www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం

18 మే 2025

## విలేఖరులు కావలెను



కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రిజకీయాలు, సామాజిక అంశిలపై అవగాహన ఉండి.. రియగల వీరికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

# భారత్ మాతాకీ జై

## సైనిక సత్తా చాటాం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- దేశానికి కష్టం వస్తే భాగ్యనగరం ముందుండాలి
- సైనికుల త్యాగం వెలకట్టలేనిది
- మోదీది వ్యూహాత్మక ఎత్తుగడ : మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- ఉగ్రవాదులకు అడ్డగా హైదరాబాద్ : మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు
- తిరంగా యాత్ర సూపర్ సక్సెస్
- వేలాదిగా తరలి వచ్చిన యువత

5లో





## THE KERALA POOJA STORE

!!Om Sri Ganesh!! GAYATHRI Vyas (Prop)

AYYAPPA, HANUMAN, BHAVANI & SHIVA

ALL DEEKSHA CLOTHES POOJA ITEMES
LERALA SAREE'S AVAILABLE

# 7-2-1016, Statiin Road, Secunderabad-03

Address
Kalptaru Plaza,
Station Road,
Bandimet,
Palika Bazar,
Shivaji Nagar,
Secunderabad,
Telangana 500003
Hours :
10 am - 10 pm









Cell : 92465 02031, 92941 07544



# వరద ముప్పు నివారణకు చర్యలు

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో పలు వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద ముప్పును నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్విందర్ కుమార్, విపత్తు నిర్వహణ విభాగం డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ లతో కలిసి జి ఎస్ ఆర్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి వరదల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరంగా అధికారులు తెలుసుకున్నారు. గత కొంతకాలంగా ప్రతి ఏటా వర్షాకాలంలో తీవ్రంగా వరదలు సంభవిస్తున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు పేర్కొన్నారు. అధిక వర్షపాతం కారణంగా వరద ముప్పు తలెత్తుతుందని, పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్ వల్ల నీటి ప్రవాహం వరదనీరు కాలనిలో చేరుతుందని కలెక్టర్ తెలిపారు. చెక్‌డ్యామ్ ఎత్తు తగ్గించేందుకు అనుమతులు లభించాయని, తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గతంలో సంభవించిన వరదల ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వాటి తీవ్రతను అధికారులకు వివరించారు. అంతకుముందు జిల్లా పర్యటన కు వచ్చిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ పూలమొక్క ను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వదం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** లింగాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ మైదం తేజ నర్సయ్య దంపతుల కుమారుడు మైదం శ్రీకాంత్ సుప్రియల వివాహ రిసెప్షన్ లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దేన రమేష్, తప్పేట రమేష్, మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ అమిరుద్దీన్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, గొట్టే శివ, తలబోయిన రాజు, రెడ్డబోయిన రాజు, మైదం రాము తదితరులు పాల్గొన్నారు.



# పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

- ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- గాలివానతో రోడ్లన్నీ బురదమయం
- వాహన టోల్ రద్దు
- అకాల వర్ష బీభత్సం



**కలంజ్యోతి, కాళేశ్వరం :** మూడో రోజూ సరస్వతి పుష్కరాలు కొనసాగుతున్న నేపథ్యంలో కాళేశ్వరానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. వారాంతం కావడంతో వాహనాల్లో భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. దీంతో మహదేవపూర్, కాళేశ్వరం రహదారిలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కాళేశ్వరం రహదారిలో దాదాపు 5 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ జామ్‌ను క్రమబద్ధీకరించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు ద్విచక్రవాహనంపై తిరుగుతూ వాహనాలను పంపించే పనిలో నిమగ్నం అయ్యారు. శనివారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరుకుంటున్నాయి. కాళేశ్వరంలోని సరస్వతీ పుష్కర ఘాట్ భక్తులతో కిటకిటలాడింది. పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గోదావరి నదిలో స్నానాలు ఆచరించి పితృదేవతలకు పిండ ప్రదానం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. పుణ్యస్నానాల అనంతరం కాళేశ్వరం ఆలయంలోని ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకుంటున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుని గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించారు. ఆయనతో పాటు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి ఉన్నారు.

**కూలిన పందిళ్లు, విద్యుత్ స్తంభాలు:**
అకాల వర్షం బీభత్సం సృష్టించింది. వర్షం కారణంగా వీఐపీ ఘాట్, ఆలయ పరిసరాలు అస్తవ్యస్తంగా మారాయి. భారీ ఈదురుగాలులకు అక్కడక్కడ ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు చినిగి రోడ్డుపై పడ్డాయి. రహదారులు బురదమయం అవడంతో పుష్కరాలకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలివాన బీభత్సానికి పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన టెంట్లు, చలువ పందిళ్లు నేలకూలాయి. వీఐపీ ఘాట్ వద్ద లైటింగ్, స్వాగత తోరణాలు దెబ్బతిన్నాయి. దీంతో సిబ్బంది వాటికి మరమ్మతులు చేశారు. పుష్కరఘాట్ వద్ద కూలిన చలువ పందిళ్లను తొలగించారు. కాగా, పుష్కరాలకు భక్తుల రద్దీ కొనసాగుతున్నది. పలుచోట్ల ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు గాలికి కొట్టుకుపోయాయి. భారీ వర్షం కురవడంతో కాళేశ్వరం మొత్తం బురదమయమైంది. దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.



కలంజ్యోతి
ఆదివారం 18.05.2025 General News
3



# భూభారతి చట్టం.. రైతుల చుట్టం



## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- 18 రాష్ట్రాల్లో భూభారతిపై అధ్యయనం చేశాం..
- జూన్ 2 నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులు..
- త్వరలో ధర్మపురికి ఆర్డీఓ, సబ్ రిజిస్టర్ కార్యాలయం
- బుగ్గారం రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగులేటి

**కలంజ్యోతి, జగిత్యాల:**

భూభారతి చట్టం రైతుల చుట్టమని, రైతులు, ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని, 18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామని, అక్కడ భూ సమస్యలకు సంబంధించి ఏమేం చర్యలు చేపట్టారావు తెలుసుకున్నామన్నారు. లక్షలాది మంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు ఆకాంక్షల మేరకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదవారికి న్యాయం జరగాలని, భూమి ఉన్న ఆసాములకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే అద్భుతమైన చట్టాన్ని తెచ్చామని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు. ధర్మపురిలో ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ప్రకటించే జాబితాలో ధర్మపురి పేరే మొదటగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ పాలన అంటేనే పేదల కష్టాలు తీరుస్తుందన్నారు. అదేవిధంగా ఎండపల్లి బీర్పూర్ మండలాలకు సొంత కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు రైతులను ప్రేమగా బాధ్యతాయుతంగా అక్కున చేర్చుకొని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

### ప్రభుత్వం గొప్పగా పనిచేస్తున్నది..

#### ఎమ్మెల్యే సంజయ్ కుమార్..

గతంలో ఎన్నడూ చూడని విధంగా కనివిని ఎరుగని రీతిలో పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా పని చేస్తున్నదని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 1975 సంవత్సరంలో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ఇందిరమ్మ ఇండ్లు నేటికీ గ్రామాల్లో చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తూ సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ నిల నిర్మాణం సాధ్యమవుతుందన్నారు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం అద్భుతంగా ఉందన్నారు. భూభారతి చట్టం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమయంలో తనకు మాట్లాడే అవకాశం దక్కడం జీవితంలో మర్చిపోలేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, నాయకులు ప్రజలకు వివరించాలని సూచించారు.

### భూ సమస్యల పరిష్కారానికి దృష్టి

#### కలెక్టర్ సత్యప్రసాద్

రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుగ్గారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, భూ సమస్యలకు సంబంధించి 844 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో అత్యధికంగా సాదాబైనామాకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయనీ, భూ సమస్యలను అన్నింటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. గ్రామాల వారిగా రెవెన్యూ రికార్డులు భూ రికార్డులు భద్రంగా ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని సమస్యల పరిష్కారానికి చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పలువురు రైతులకు భూమి హక్కు పత్రాలను అందించారు. అంతకుముందు మంత్రి శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి శేష వస్త్రం, గజమాలతో ఘనంగా సన్మానించారు.



## చిలిపిచాడు మండలంలో..

**కలంజ్యోతి, నర్సాపూర్ :** ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గంలో చిలిపిచాడు మండలంలోని శీలంపల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన భూభారతి సదస్సు లో రాష్ట్ర మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధరణిలో అవకతవకలు ఉండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి చట్టాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సరియైన సమయంలో ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అరేకపూడి గాంధీ ఆదేశాల మేరకు మదీనగూడలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తలంతా సైనికుల్లా క్షేత్రస్థాయిలో కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ కౌన్సిల్ ఛైర్మెన్ శివసేన రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చల్లా నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, సీనియర్ నాయకులు యాదా గౌడ్, కే రాంచందర్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, గఫుర్, బాపునగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, రవీందర్, మల్లేష్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారీ, షఫీ, ముక్రమ్, ఇర్ఫాన్, శశాంక్, తదితర డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 22న హిందూ ఏక్తా యాత్ర

**బీజేపీ మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం**

**కలంజ్యోతి, మల్యాల :** కరీంనగర్ లో గత 15 సంవత్సరాలుగా కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హిందూ ఏక్తాయాత్రను నివిజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం పిలుపునిచ్చారు. కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో నిర్వహించారు.. ఈనెల 22న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న హిందూ ఏక్తాయాత్రలో హిందూ బంధువులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, బీజేపీ నాయకులను కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, నేరెళ్ల శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు సంగని రవి, కొల్లూరు గంగాధర్, రాజయ్య, రాచర్ల రమేష్, రాజు, నులుగొండ సురేష్, పిల్లి రాజశేఖర్, బూత్ కమిటీ, అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

**అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ**



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ నెల 19న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో గిరిపుత్రుల సంక్షేమం కోసం 'ఇందిర సౌరగిరి జల వికాస పథకం'ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి, కలెక్టర్ బాదావత్ సంతోష్ కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజనుల జీవితాల్లో ఆనందం నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు అనేక పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. గిరిజనుల సామాజిక, ఆర్థికస్థితిని మెరుగుపరచేందుకు రైతులకోసం భూసంవృద్ధి, ఉద్యానవన అభివృద్ధి, సాగునీటి సదుపాయాలు, సాగులో ఆధునిక పద్ధతుల ప్రవేశపెట్టడం వంటి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామన్నారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకం భాగంగా ఆర్ఓఎఫ్ఆర్ భూములను లబ్ధిదారులకు మంజూరు చేయడం, ఆ భూముల్లో వాణిజ్య పంటలుగా పండే పండ్ల మొక్కలు నాటడం, డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థల ఏర్పాటు వంటివి అమలవుతున్నాయన్నారు. ఈ చర్యల ద్వారా గిరిజన రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉండటంతో పాటు, వ్యవసాయ రంగంలో వారి జీవన ప్రమాణాలు ఆర్థికంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంతోనే ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. మాచారం గ్రామంలోని 50 ఎకరాల విస్తీర్ణంలో గల ఆర్ఓ ఎఫ్ఆర్ భూములుగల 27 మంది లబ్ధిదారులకు వాణిజ్య పంటలైనా అయిన పండ్ల మొక్కలు అవగాడో, మామిడి, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, వెదురు మొక్కలను ఉద్యానవన శాఖ నిబంధనల మేరకు నాటడం పూర్తి అయ్యిందని, దానికి అనుబంధం పనులైన డ్రిప్పు పైపులు అమర్చు డం, స్పింకర్ల్ ఏర్పాటు తదితర పనులన్నీ పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్**

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలోని లక్సెట్టిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలలో మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావుతో కలిసి జిల్లా ఇంటర్మీడియట్, విద్యాశాఖల అధికారులు, సంబంధిత ప్రిన్సిపాళ్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలోని లక్సెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల లలో విద్యార్థులకు అవసరమైన మేరకు సదుపాయాలు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నూతన భవన నిర్మాణం చేపట్టి ఫర్నీచర్, ల్యాబ్ పరికరాలు, బోధన సామాగ్రి ఇతర అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పాత భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలో 126 మంది, జూనియర్ కళాశాలలో 320 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు చిత్తశుద్ధితో పని చేయాలని, విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఫర్నీచర్ సంబంధిత సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ మాతాకీ జై

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

ఆపరేషన్ సిందూర్ లో సైనిక సత్తా చాటామని, స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన ఆయుధాలతో విజయభేరి మోగించామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశానికి కష్టం వస్తే భాగ్యనగరం ముందుండాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని భారత సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ నగరంలోని ట్యాంక్‌బండ్ పై బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది. ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, బీజేపీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తిరంగా యాత్రకు విద్యార్థులు, యువత భారీ ఎత్తున తరలివచ్చారు. ఆర్మీ రిటైర్ అధికారులు, మహిళలు బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. ఈ సందర్భంగా
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు భారత సైనికులు ధీటుగా సమాధానం చెప్పారని తెలిపారు. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి పాకిస్తాన్ తోకను మన సైన్యం కత్తిరించిందన్నారు. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఇది జస్ట్ శాంపిల్ మాత్రమే అన్నారు. ఈ యుద్ధంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన ఆయుధాలను ఉపయోగించామన్నారు. స్వదేశీ ఆయుధాలతో బాంఢాగారం నిండిందన్నారు. ఆకాష్ క్షిపణి దాయాదికి చుక్కలు చూపిందన్నారు. వాళ్ళ ప్రతి చర్యలను మనం ధ్వంసం చేయగలిగామని తెలిపారు. మన దగ్గర చాలా గొప్ప ఆయుధాలు, క్షిపణులు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశానికి ఏదైనా సమస్య వస్తే భాగ్యనగరం ముందుండాలని కిషన్ రెడ్డి కోరారు.

### మోదీది వ్యూహాత్మక ఎత్తుగడ – వెంకయ్య నాయుడు

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆయన మాట్లాడుతూ వీరోచిత పోరాటం చేసిన సైనికులందరికీ జేజేలు కొట్టాలన్నారు. ఒకప్పుడు ప్రపంచానికి విశ్వ గురువుగా ఉన్న భారత్.. ఇప్పటి వరకు ఏ దేశంపై యుద్ధానికి కాలుదువ్వలేదని గుర్తు చేశారు. మన దేశాన్ని కాపాడుకోవడానికి మాత్రమే ఆపరేషన్ సిందూర్ పేరిట ఎదురు దాడి చేశామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యూహంతో వ్యవహరించారన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా భారత్ ఉన్నదని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో మరోమారు పాక్ యుద్ధానికి వస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

### ఉగ్రవాదులకు అడ్డగా హైదరాబాద్

మాజీ గవర్నర్ విద్యాసాగర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ ఉగ్రవాదులకు అడ్డగా మారిందన్నారు. కొన్ని రాజకీయ శక్తులు వారికీ ఆశ్రయం ఇస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ కేంద్రంగా రెచ్చిపోతున్న ఉగ్రవాదులకు ముగింపు పలకాలని ఆయన సూచించారు. లేదంటే హైదరాబాద్ లో మత కల్లోలాలు చెలరేగే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మతాన్ని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేయొద్దని, అటువంటి వారిని ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.

### తారల తళుకులు

తిరంగా యాత్రలో సినీ తారలు తళుక్కుమన్నారు. సినీ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నటి జయప్రద, సింగర్ మంగ్లీ, మంచు లక్ష్మి లాంటి తారలు హాజరయ్యారు. తిరంగా జెండా పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. భారత్ మతా కీ జై నినాదాలతో మార్మోగుతూ ట్యాంక్ బండ్ పరిసరాలను మరింత ఉత్సాహంగా మార్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సాయి శ్రీనివాస్, మంగ్లీ, జయప్రద, డీకే అరుణలు కలిసి ర్యాలీ ఆసాంతం నినాదాలతో హోరెత్తించారు.

### తిరంగా యాత్ర సూపర్ సక్సెస్

తిరంగ యాత్ర సూపర్ సక్సెస్ సాధించింది. ర్యాలీకి హైదరాబాద్ యువత మేము సైతం అంటూ తరలి వచ్చింది. వేల సంఖ్యలో యాత్రలో హాజరై.. నినాదాలతో ఉత్సాహం ప్రదర్శించారు. వీరికి ట్యాంక్ బండ్ పై కాలేజీల విద్యార్థులు, అన్ని ప్రాంతాల ప్రజలు కూడా తోడవ్వడంతో జనసందోహం భారీగా మారింది. ఫలితంగా ట్యాంక్ బండ్ ప్రజలతో పూర్తిగా కిక్కిరిసిపోయింది. ఒకానొక దశలో కొంత మేర వారిని నియంత్రించడం పోలీసులకు కూడా కష్టంగా మారింది. సైనికులకు సంఘీభావంగా పెద్ద ఎత్తున తరలి రావడం అందరిలోనూ జోష్ నింపింది.

### పోలీసులపై కిషన్ రెడ్డి అసహనం

ర్యాలీ సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని ఫ్లాప్ చేయాలని చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేసిన కిషన్ రెడ్డి, బీజేపీ తిరంగ్ ర్యాలీలో జరిగిన తోపులాటపై కూడా స్పందించారు. తోపులాటలో మందకృష్ణ మాదిగ కాలికి గాయం కావడంతో ఆయనను వెంటనే ర్యాలీ నుంచి ఆస్పత్రికి తీసుకెళ్లారు.









### విద్యార్థులకు నాణ్యమైన
# విద్యనందించాలి
### నాగర్ కర్నూల్ కలెక్టర్ సంతోష్

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉపాధ్యాయులకు సూచించారు. వేసవిలో నేపథ్యంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు హాజరైన కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కార్ బడుల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో 530 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు.



## క్రీడా సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని తక్కలపల్లి గ్రామానికి చెందిన యువకులు శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి పలు క్రీడా సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రీడలు, అభివృద్ధి తదితర సమస్యల గూర్చి వినతిపత్రంలో పేర్కొన్నారు. యువకులు క్రీడల్లో ఉత్సాహంతో పాల్గొనడంతో త్వరంలోనే సదుపాయాలను, క్రీడలకు సంబంధించిన క్రికెట్ కిట్లు, నెట్లు, వాలీబాల్ ఇట్లు క్రీడా మైదానంలో వెలుతురు, క్రీడ మైదానంలో వెలుతురు కోసం స్తంభాలు, లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



### బాలసదన్ శిశుగృహాలను సందర్శించిన
# సివిల్ సీనియర్ జడ్జి

**కలంజ్యోతి, జగిత్యాల :** పట్టణ కేంద్రంలోని బాలసదన్ శిశు గృహాలను శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి వెంకటమల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ సందర్శించారు. న్యాయ విజ్ఞాన సదస్సులో బాలసదన్ లోని సిబ్బందితో కలిసి ముచ్చటించారు, పిల్లలు బాల్యం నుంచే మంచి నడవడికను అలవర్చుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్. కే చంద్రమోహన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ పీ సతీష్, ఆర్ విజయ్ కృష్ణ, సీహెచ్ అనురాధ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్, డీఎల్‌సీఏ సూపరిండెంట్ వెంకన్న పాల్గొన్నారు.



# కొండగట్టులో భక్తుల రద్దీ



**కలంజ్యోతి, మల్యాల :** జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం ముత్యంపేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొన్నది. తెల్లవారుజామున నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. ఈ నెల 20 నుంచి 22 వరకు హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల ఏర్పాటు పనులలో అధికారులు నిమగ్నమయ్యారు.

### బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఎంపికకు
# దరఖాస్తుల స్వీకరణ
### జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్రెడ్డి

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం గల ప్రైవేట్ పాఠశాలలు 202526 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఎంపిక కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన పాఠశాలలలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు 5వ తరగతి విద్యార్థులు 42 వేలు ఉపకార వేతనం, ఉచిత భోజన, వసతితో పాటు 2 జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ట్యూషన్ ఫీజు నిమిత్తం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 1వ తరగతి (డే స్కాలర్)లో ఎంపికైన విద్యార్థులకు 28 వేల రూపాయలు ఉపకార వేతనం, ట్యూషన్తో పాటు ఉచిత 2 జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల నిమిత్తం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను ఈ నెల 21వ తేదీ లోగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అందించాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు పాఠశాల అనుమతి ధృవీకరణ పత్రం, పాఠశాలలో సదుపాయాలు, భవనం ప్లాన్, అగ్నిమాపక భద్రత, గత 5 సంవత్సరల ఉత్తీర్ణత శాతం, పాఠశాలలో నిర్వహించబడుతున్న కోర్సులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలు సమర్పించాలని, అన్ని ప్రాథమిక సౌకర్యాలతో తగినంత మంచి నివాస వసతి ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల ప్రైవేట్ పాఠశాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వసతి గృహాలలో ఖాళీగా ఉన్న అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ
### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలోని వెనుకబడిన తరగతుల ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో ఖాళీగా ఉన్న అడ్మిషన్ల కొరకు 202526 విద్యా సంవత్సరానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ మెట్రిక్లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు జిల్లాలోని మంచిర్యాల, లక్షెట్టిపేట, జన్నారం, దండేపల్లి, జైపూర్, మందమర్రి, చెన్నూర్ లలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహాలలో బి.సి. (227), ఎస్.సి. (63), ఎస్.టి. (23), ఇతరులు (40) మొత్తం 353 మందికి అడ్మిషన్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ (కళాశాల వసతిగృహాలు)లో జిల్లాలోని మంచిర్యాల, లక్షెట్టిపేట, బెల్లంపల్లి, చెన్నూర్, మందమర్రి లలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల వసతి గృహాలలో బి.సి. (244), ఎస్.సి. (117), ఎస్.టి.(31), ఇతరులు (41) మొత్తం 433 మందికి అడ్మిషన్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆన్లైన్లో www.bchostels.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

Cinema కలంజ్యోతి
ఆదివారం 18.05.2025



# ఈ రాత్రి మీకే అంకితం..

మిల్క్ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రీసెంట్‌గా 'ఓదెల-2' సినిమాతో మనముందుకు వచ్చింది. థియేటర్లలో రిలీజ్ అయిన ఈ మూవీ అనుకున్నంతగా ఆకట్టుకోలేక పోయింది. ఇక మరోపక్క ఐటెమ్ సాంగ్స్‌లో డ్యాన్స్ చేస్తూ తన అందాలతో వావ్ అనిపిస్తుంది. ఇక ఈ భామ వ్యక్తిగత విషయానికి వస్తే.. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో మొన్నటి వరకు పీకల్లోతు ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ జంట బ్రేకప్ చెప్పకున్నారని, ఒకరి ఫొటోలు మరొకరు డిలీట్ చేసుకున్నారని చాలా రూమర్స్ సోషల్ మీడియాలో వస్తున్నాయి. అయితే వీటిపై వీరిద్దరూ స్పందించలేదు. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది తమన్నా. తన లేటెస్ట్ ఫొటోస్, వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ ఫాలోవర్స్‌ను పెంచుకుంటుంది. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా తమన్నా తన సామాజిక మాధ్యమాల్లో కొన్ని అదిరిపోయే ఫొటోస్ షేర్ చేసింది. అందులో బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్‌లో స్టన్నింగ్ లుక్స్‌కి స్టిల్స్ ఇచ్చింది. ఇక వాటికి 'ఈ రాత్రి ప్రేక్షకులకు అంకితం చేయడానికి సిద్ధంగా ఉంది' అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్‌గా మారగా.. నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.